విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

ప్రభుత్వ నిరంకుశ చర్య: టీడీపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్ట్‌చేయడం ప్రభుత్వ నిరంకుశ చర్య అని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల నారా చంద్రబాబునాయుడును అర్ధరాత్రి అరెస్ట్ చేసేలా ఈ ప్రభుత్వం కుట్ర పన్నిందని అన్నారు. చంద్రబాబును అరెస్ట్‌చేయడంతో ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లాయన్నారు. ఇది ఒక దుర్మార్గమైన చర్య అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే స్థాయి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లుకు లేదన్నారు. వ్యక్తిగత విమర్శలు చేయడం రాచమల్లు మానుకోవాలన్నారు. మాజీ మున్సిపల్ ఇంచార్జ్ చైర్మెన్ వైఎస్ జబీవుల్లా మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ దుర్మార్గమైన చర్య అన్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా, స్పీకర్ అనుమతి లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారు అని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో పాణ్యం సుబ్బరాయుడు, కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, మాజీకౌన్సిలర్ బాలయ్య, ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మచ్చలేని చంద్రుడు బాబు

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మచ్చలేని చంద్రుడని, ఎన్ని కేసులు పెట్టుకున్న స్వచ్ఛందంగా బయటికి వస్తారని టీడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి కృష్ణ అన్నారు. ఆదివారం అరుణాచలంలో చంద్రబాబుకు బెయిల్ రావాలని, ఈ సైకో ముఖ్యమంత్రి నుండి ప్రజలను కాపాడాలని అరుణాచలంలో 14 కిలోమీటర్లు గిరి ప్రదక్షణ చేసి 108 కొబ్బరికాయలు కొట్టి, అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకొని స్వామివారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు సైకో ముఖ్యమంత్రి వలన రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులను ఏదో విధంగా అరెస్టులతో భయపెట్టాలని చూస్తున్నారన్నారు. అరెస్టులకు తెలుగుదేశం పార్టీ భయపడదని, మా నాయకుడు చంద్రబాబు నాయుడు మచ్చలేని చంద్రుడిలా బయటికి వస్తారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్షమే కాకుండా ఎంతోమంది భూమిని కోల్పోయిన వారు ఉన్నారని, పెన్షన్ కోల్పోయిన వారు ఉన్నారని ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతోమంది బాధితులు ఉన్నారన్నారు. ఇటువంటి వ్యక్తికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

ప్రజలందరినీ చల్లంగా చూడు రామా...!

విశాలాంధ్ర - అట్లూరు : అట్లూరు మండల ఎంపీపీ ఇన్‌ఛార్జ్, వైఎస్ఆర్ సీపీ మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డెయ్య అట్లూరు మెయిన్ విలేజ్ ఎస్‌సీ కాలనీలో నూతన రామాలయంలో రాముడు, సీత, లక్ష్మణుల విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలందరినీ చల్లంగా చూడు రామా..! అని ఆ స్వామి వారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అట్లూరు క్రిష్ణయ్య చేతికి పోతిరెడ్డి రెడ్డెయ్య రూ.10 వేలు విరాళంగా తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆయనను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. పోతిరెడ్డి రెడ్డెయ్య వెంట అగ్రహారం నరసారెడ్డి, పొత్తపి నరసింహా, పొత్తపి పెంచలయ్య, వరికూటి రాజా తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి నూతన భవనంలో సేవలు

విశాలాంధ్ర - యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని వ్యవసాయ మార్కెటు యార్డు ప్రాంగణంలో ప్రారంభించిన నూతన మునిసిపల్ కార్యాలయంలో నేటి నుండి (సోమ వారం) కార్యకలాపాలు ప్రారంభిస్తున్న ట్లు మునిసిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. పన్నుల చెల్లింపు కౌంటర్ కూడా కొత్త కార్యాలయం లోనే ఉంటుందన్నారు. ముద్దనూరు రోడ్డులోని పాత కార్యాలయం లో ఎలాంటి సేవలు అందుబాటులో వుండవన్నారు. పుర ప్రజలు ఈ అంశాన్ని గమనించి ఏదేని సేవలకై కొత్త కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

దీక్షా శిబిరంలో కలమల్ల టిడిపి శ్రేణులు

విశాలాంధ్ర - యర్రగుంట్ల : తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ నియోజకవర్గ కేంద్రమైన జమ్మలమడుగులో ఆ పార్టీ నిర్వహించిన నిరాహార దీక్షా శిబిరంలో యర్రగుంట్ల మండలం, కలమల్ల గ్రామానికి చెందిన పలువురు టిడిపి శ్రేణులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. దీక్షలో ఉన్న నియోజకవర్గ పార్ట బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డితో వీరు కొద్దిసేపు మాట్లాడారు. అలాగే పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులు రెడ్డి, జిల్లా అధ్యక్షులు మల్లేల సిద్దారెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణ రెడ్డి, చదిపిరాళ్ల శివనారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రవణ రెడ్డితో కూడా వీరు మాట్లాడటం కనిపించింది. ఈ కార్యక్రమంలో రాం ప్రసాద్, కుమార్ రాజా, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు పట్టువస్త్రాల బహూకరణ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె షాదీఖానాలో జరిగిన ఓ వివాహ వేడుకల్లో నూతన వధూవరులకు పట్టువస్త్రాలను బహూకరించారు. షాదీఖానాలో ఆదివారం బల్లారపు మీసాల రవికుమార్ కుమారుడు ప్రశాంతకుమార్, భాగ్యశ్రీల వివాహం జరిగింది. ఈ సందర్భంగా విజయవాడ టీడీపీ కార్యాలయం నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పంపిన ఈ పట్టువస్త్రాలను పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి సతీమణి మాధవీలత, వేంపల్లె మండల ఇన్‌చార్జి ముసల్‌రెడ్డిగారిపల్లె రఘునాథ్‌రెడ్డి, మారెడ్డి జోగిరెడ్డిలు నూతన వధూవరులకు సమర్పించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ మాజీ డైరెక్టరు షబ్బీర్, పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి, జయచంద్రారెడ్డి, అశోక్, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.

గబ్బు...గబ్బు...జబ్బు...!

వీధులు ఇలా...ర్యాంకుల ఎలా..?

అధ్వాన్నంగా పారిశుధ్యం- 'స్పందన' ఫిర్యాదులపై స్పందన కరువు

విశాలాంధ్ర - యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతమైన పురపాలిక పరిధిలో పారిశుధ్యం పనులు అధ్వాన్నంగా మారిన నేపథ్యంలో పలు ప్రాంతాలు మురికి కూపాలుగా దర్శనం ఇస్తూ దోమలకు, పందులకు ఆవాసాలుగా మారి స్థానిక ప్రజల ఆరోగ్యాలపై పెను ప్రభావం చూపుతున్నప్పటికీ సంబంధిత పురపాలిక యంత్రాంగం చోద్యం చూస్తుండటం మినహా చర్యలకు ఉపక్రమించకపోవడంపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. సీజనల్ వ్యాధులు విజృంభించే సమయం అయినందున తేలికపాటి వర్షాలకే పాదాచారులు నడిచేందుకు కూడా వీలులేని వీధులు ఉన్నాయి. ఉదాహరణకు 12 కౌన్సిల్ వార్డు ప్రాంతమైన కటిక బజారు వెనుక ప్రాంతంలోని నివాసులు దుర్వాసన వెదజల్లుతున్న బురద నీటితో రోగాల బారిన పడుతున్నారు. నడిచే వీలులేక ఇక్కడి వారు మరో మార్గం గుండా రాకపోకలు కొనసాగిస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అలాగే ఇక్కడికి సమీపంలోని 13వ కౌన్సిల్ వార్డు పరిధిలో పందుల సంచారం అధికంగా ఉంది. ఇవి నివాస గృహాల మధ్య సంచరిస్తూ వృద్ధులకు, చిన్నారులకు సమస్యగా మారాయి. గుంపులు గుంపులుగా పరుగులు తీస్తూ ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు సృష్టిస్తున్నాయి. ఇవి అప్పుడప్పుడూ ఓ చోటకు చేరి పోట్లాటకు దిగడం, వాటిని గమనించిన కుక్కలు వీటిపైకి లంఘించడం నిత్య కృత్యంగా మారింది. అయినప్పటికీ సదరు పురపాలిక యంత్రాంగం స్పందించదు. ఎవరైనా స్పందనలో కుక్కలు, పందుల సంచారంపై ఫిర్యాదు చేస్తే ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్ల కారణంగా తాము ఏమీ చేయలేకపోతున్నామని సమాధానం చెబుతుండటం కొసమెరుపు. ఇదిలా ఉండగా రాణివనం ప్రాంతం ప్రొద్దుటూరు ప్రధాన రహదారి రైల్వే స్టేషన్ క్రాస్ వద్ద పురపాలిక యంత్రాంగం ఏర్పాటు చేసిన చెత్త డంపర్ బిన్ వద్ద దుర్గంధం అధికంగా ఉంది. ఇక్కడి సిమెంటు తొట్టిలోని వ్యర్థాలను సిబ్బంది పూర్తి స్థాయిలో తొలగించకుండా అరకొరగా తీసుకెళ్లుతుండటం, నిప్పు పెడుతుండటం జరుగుతోందన్న ఆరోపణలు బలం గా ఉన్నాయి. ఇక్కడి డంపర్ బిన్ వద్ద వ్యర్థాల రొచ్చు దుర్గంధం వెదజల్లుతూ రోడ్డుపైకి చేరుతోంది. ప్రభుత్వ కార్యాలయాలు అధిక శాతం ఇక్కడే ఉన్నాయి. ఈ కారణంగా ప్రజల సంచారం ఎక్కువగా ఉంటోంది. ఇక్కడి రోడ్డుకు అటువైపుకు దుకాణాలు కూడా అనేకం ఉన్నాయి. ప్రజలు తమ ముక్కులు మూసుకొని ఈ ప్రాంతంలో తిరగాల్సి వస్తోందంటే పారిశుధ్యం పనులు ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో స్పష్టమవుతోంది.

ర్యాంకు ఎలా...?: కేంద్ర ప్రభుత్వం ప్రతీ ఏటా ప్రకటించే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్ పక్షాన ర్యాంకులు సాధించేందుకు స్థానిక పురపాలిక అధికారులు పారిశుధ్యంపై దృష్టి సారిస్తున్న దాఖలాలు లేవని చెప్పవచ్చు. పరిస్థితి ఇలా వుంటే ర్యాంకులు ఎలా వస్తాయన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

ఉపఖజానా కార్యలయం నూతన భవనాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని బ్రిటిష్ కాలం నాటి కార్యాలయంలో ఉప ఖజానా కార్యాలయం ఉన్న విషయం అందరికీ తెలిసిందే ఉప ఖజానా కార్యాలయం అధికారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి నూతన ఉప ఖజానా భవనానికి గత కొద్ది నెలల కిందట స్థలాన్ని కేటాయించారు. ఆదివారం ఉపఖజానా కార్యలయం నూతన భవనాన్ని ప్రారంభోత్సవం కార్యక్రమానికి కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డిరాష్ట్ర ఎపియస్ఆర్‌టిసి చైర్మన్ మల్లికార్జున్ రెడి, చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ పినరేన్ రామాంజన్ రెడ్డి, రాష్ట్ర పరిశ్రమల ప్రభుత్వ సలహాదారులు రాజోలివీరారెడ్డిలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉప ఖజానా కార్యాలయం ఆవరణం లోని శిలాపలకాన్ని పూజ ఘనంగాఆవిష్కరించి రిబ్బన్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి, డిసిసి బ్యాంకు ఉపాధ్యక్షుడు రాజుపాలెం సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ సి పుల్లారెడ్డి, నగర వైస్ చైర్మన్ మారుజోళు శ్రీనివాసరెడ్డి, మహమ్మద్ సాదిక్, వార్డ్ కౌన్సిలర్ రాజోలు, నిఖిల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గుత్తదారుడు మోహన్ రెడ్డి, ఆర్విఎన్ఆర్ ఉప ఖజానా అధికారి సుధీర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలి..!

విశాలాంధ్ర - కడప రూరల్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం కడప నగరంలోని నారాయణ కళాశాలలో నిర్వహిస్తున్నడం తో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జీ వలరాజు మాట్లాడుతూ సెలవు దినాల్లో కళాశాల నిర్వహించడం విద్యార్థుల హక్కులకు భంగం కలిగించడమేనని, పైగా ప్రభుత్వ నిబంధనలు లెక్కచేయటువంటి నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. ఆర్ఓకు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేయగా కళాశాల కు స్వయంగా నేనే వచ్చి విజిట్ చేస్తానని మీరు చెప్పిన అంశాలన్నీ పరిగణలోకి తీసుకుంటానని అనడం జరిగింది. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు విద్యార్థులను క్లాసు రూముల్లో ర్యాంకులు మార్కులు పేరుతో మర యంత్రాల్లాగా విచక్షణారహితంగా మానవతా విలువలకు సామాజిక స్పృహకు భంగం కలిగే విధంగా నారాయణ విద్యాసంస్థలు మారుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెలవు దినాల్లో కళాశాలల పెట్టడం మాటికి విద్యార్థుల హక్కులను హరించడమేనని, సెలవు దినాల్లో కళాశాల నిర్వహిస్తే విద్యాధికారులు చర్యలు తీసుకునేంతవరకు ప్రత్యక్ష ఉద్యమాలకు పెద్దపీట వేయాల్సి ఉంటుందని, వెంటనే ఆర్ఐఓ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి వలరాజు, నగర అధ్యక్ష, కార్యదర్శులు కే శివ శంకర్, బి అరుణ్, నగర్ నాయకులు చంద్ర, అక్కిరానంద్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ స్వామి ఊరేగింపు

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి కడప కమిటీ ఆధ్వర్యంలో కడప నగ రం అక్కాయపల్లి లోని కాంట్రాక్టర్ రామలింగా రెడ్డి ఇంటి వద్ద 6 వ తేదీ శ్రీకృష్ణాష్టమిరోజు న శ్రీ కృష్ణ ప్రతిమను కొలువు దీర్చి 5 రోజులు నిత్య పూజలు చేసి 5 వ రోజు ఆదివారం నాడు శ్రీ కృష్ణ స్వామి ఊరేగింపు కార్య క్రమం ఘనంగా జరిగింది. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. శ్రీకృష్ణ స్వామి ఊరేగింపు ను అక్కాయపల్లి వేదిక నుంచి మొదలుపెట్టి శాస్త్రీ నగర్, బాలాజీ నగర్,కాగితాలపెంట నబికోట మీదుగా తిరిగి అక్కాయపల్లి వేదిక వద్దకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగింది.ఈ ఊరేగింపు వేడుకలు మంగళ వాయి ద్యాలతో భక్తి శ్రద్ధలతో ఘనంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి కడప కమిటీ సభ్యులు బి.నవనీశ్వర రెడ్డి, బి.నాగ మల్లారెడ్డి, సి.ఈశ్వర్, ఆర్.పెరుమాల్, జి.యల్లా రెడ్డి, బి.సామ్రాట్, బి.వాసంతి, పి.సదానంద, ఎన్.నాగేంద్ర, కె.సుదర్శన్‌లు అలాగే ప్రబోధా సేవ సమితి ఇతర కమిటీల భక్తులు అనేకమంది కడప, నంద్యాల జిల్లాల నుండి పాల్గొన్నారు.

జగన్ పతనం ప్రారంభం

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : టిడిపి నేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో సీయం జగన్ పతనం ప్రారంభమైందని, జగన్ పరిపాలనా పిచ్చికి పరాకాష్ట అని ఒంటిమిట్ట మండల తెలుగు దేశం పార్టీ యువనాయకులు పొన్నం స్వామి అన్నారు. ఆదివారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ సీఐడి పోలీసులు చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ నిరసనలకు పిలుపునిచ్చిందని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాలన నీచ నికృష్టంగా ఉందని, జగన్ నిరంకుశ వైఖరి యావత్ భారత దేశం మొత్తం తెలిసిపోయిందన్నారు. ఇక్కడ ఆంధ్ర ప్రదేశ్‌లో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, జగన్‌కు తొందరలోనే గద్దె దిగడం ఖాయమని ఆయన అన్నారు. మచ్చలేని నాయకుడు చంద్రబాబు అని ఆయన ఉద్ఘాటించారు. నీతివంతమైన నాయకుడిని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 14 ఏళ్లు సీయం గానూ, మరో 14 ఏళ్లు ప్రతిపక్ష నాయకుడుగా ప్రజల కోసం పోరాటం చేస్తున్న మహానాయకుడిని అరెస్టు చేయడం పైశాచిక ఆనందం పొందారని ఆయన జగన్‌పై నిప్పులు చెరిగారు. . సైకో పాలనను ఏపీ నుంచి దించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు మతిలేని నాయకుడని, ఎన్ని కేసులు పెట్టినా వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

నిన్న కాసుల గలగల - నేడు కొనుగోళ్లు వెలవెల

దయనీయస్థితిలో టమాట రైతు

విశాలాంధ్ర-పులివెందుల: నిన్నగాక మొన్న కాసులు గలగలమనిపించిన టమాల ధరలు నేడు కొనుగోలు చేసే వారు కరువై వెలవెలబోతున్నాయి. దీంతో టమాట రైతు పరిస్థితి దయనీయంగా మారింది. వాటిని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతో కొన్ని ప్రాంతాలల్లో వాటిని మూగజీవాలకు ఆహారంగా అప్పగించారు. మరికొన్ని ప్రాంతాలల్లో రోడ్డుపైనే పడవేశారు. సరిగానిన్నగాక మొన్న ఆకాశానికి చేరిన టమోటా ధరలు ఇప్పుడిప్పుడే వాటి ధరలు భారీగా తగ్గాయి. నెలక్రితం టమోటా ధర కిలో రూ.150లు నుంచి రూ.200ల వరకు పలికాయి. ఇటీవల కాలంలో మార్కెట్‌లో టమోటా నాణ్యతబట్టి కిలో రూ.30ల నుంచి రూ.50ల వరకు క్రయ, విక్రయాలు సాగు తున్నాయి. ఇప్పుడు టమాల ధరల పరిస్థితి ఘోరంగా ఉంది. కిలో రూ.10ల చొప్పున విక్రయాలు సాగుతున్నాయి. ఒకప్పుడు టమోటాలు గిట్టుబాటు కాక కొంత మంది రైతులు పంటను మూగజీవాలకు అప్పగించారు. మరికొంత మంది రైతులు రోడ్లపైనే పారవేశారు. ఆ తర్వాత కొన్నాళ్లకు టమోటా ధరలకు రెక్కలొచ్చాయి. వీటి ధరలు ఆకాశాన్నంటడంతో దీంతో టమోటాలు కొనుగోలు చేయాలంటే పేదలు, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు టమోటాలు రుచింపలేదు. వీటి స్థానంలో చాలా మంది ప్రజలు టమోటాలకు బదులు చింతపండు వినియోగించారు. జిల్లా వ్యాప్తంగా టమోటా కొరత ఏర్పడటంతో ప్రభుత్వాలు కూడా స్పందించాయి. ఇందుకు ప్రత్యామ్నాయంగా మదనపల్లె నుంచి పులివెందులకు టమోటాలు రప్పించి కిలో రూ.50ల చొప్పున విక్రయించారు. ఆధార్ కార్డుకు కిలో చొప్పున టమోటాలు విక్రయించారు. ఎన్నడూ లేని విధంగా టమోటా ధరలు నింగినితాకడం ప్రభుత్వాలను కలవరపాటుకు గురిచేశాయి. ఈ ఏడాది విపరీతమైన ఎండలు, ఉష్ణోగ్రతలు ఉండటంతో టమోటా పంటకు అనుకూలించలేదు. టమోటా మొలకదశలోనే పైరు దెబ్బతినింది. మరికొన్ని చోట్ల టమోటా నిట్టనిలువునా ఎండిపోయింది. దీంతో టమోటా కనివినీ ఎరుగని రీతిలో కొరత ఏర్పడింది. అయితే కష్టాలకు ఓర్చుకుని సాగు చేసిన రైతుకు పంట పండింది. కాసులు కురిపించాయి. ఏదో విధంగా టమోటా రైతుకు కాలం కలిసిరావడంతో గట్టెక్కారు. సాధారణంగా పంట ఉంటే ధర ఉండదు, ధర ఉంటే పంట ఉండదు. చాలా కాలం నుంచి ఈ పరిస్థితి నెలకొంది. నెలక్రితం సాగు చేసిన టమోట పంట ఇప్పుడిప్పుడే రైతుకు ఆదాయం ప్రారంభమైంది. మున్ముందు వర్షాలు సమృద్ధిగా వస్తే టమోటా అధిక విస్తీర్ణంలో సాగు చేసే అవకాశం ఉంది. బహుశా సెప్టెంబరు నుంచి డిసెంబరు వరకు పంట ఉంటుంది. ఇప్పుడిప్పుడే ధరలు అదుపులోకి రావడంతో సామాన్యులకు ఊరట లభిస్తుంది. అయితే కేవలం వాటి ధరలు మరి తగ్గడంతో రైతుకు దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది. కనీసం సాగుకు వెచ్చించిన పెట్టుబడి కూడా లభించలేదని రైతులు తెలిపారు. అటు రైతుకు నష్టంలేకుండా ఇటు వినియోగదారుడికి ధరలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉంది.

ఆర్ఆర్ టివి చానల్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో సీనియర్ పాత్రికేయులు కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రామ రాజ్యం టివి చానల్ కార్యాలయాన్ని ఆదివారం విశ్రాంత ఆర్మీ ఉద్యోగి గంగిరెడ్డి, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, సీనియర్ పాత్రికేయుడు జివి శేషారెడ్డిలు ప్రారంభిం చారు. గండిరెడ్డి మాట్లాడుతూ తాను కూడా పదవీ పొందిన అనంతరం సామాజిక సేవలకే అధిక ప్రాధాన్యత నిచ్చానన్నారు. వికలాంగ సేవకుడు జనార్ధన్‌రెడ్డి ఏర్పాటు చేసిన దీనబంధు కార్యక్రమంలో పాల్గొం టూ అనేక సేవలందిస్తూ వస్తు న్నానన్నారు. అందరూ బాగుం డాలన్నదే నినాదంతో సేవలందిస్తు న్నానని తెలిపారు. కొండా రెడ్డి మాట్లాడుతూ పులివెందులలో సీనియర్ పాత్రికేయు డు కృష్ణయ్య, ఆర్ఆర్ టివి చానల్ ప్రారంభించడం ఎంతో గర్వ కారణమన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవలను అలవరచు కుంటే సమాజం పురోభివృద్ధి చెందుతుందన్నారు. ఆర్ఆర్ టివి చానల్‌ను సద్వినియోగం చేసుకోవాలని శేషారెడ్డి ఆకాంక్షించారు.

వివాహేతర సంబంధంతోనే నాగరాజు హత్య :డీఎస్పీ నాగరాజు

విశాలాంధ్ర-పులివెందుల: లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో ఈ నెల 8వ తేదీన వివాహేతర సంబంధంతోనే నాగరాజు హత్యకు గురైనట్లు డీఎస్పీ నాగరాజు వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన ఆదివారం స్థానిక స్టేషన్‌లో మీడియాకు వివరించారు. ఆ వివరాలిలా వున్నాయి. అంబకపల్లె గ్రామానికి చెందిన నాగరాజుకు భార్య ముగ్గురు సంతానం ఉన్నారు. సుమారు ఐదేళ్ల క్రితం నాగరాజు అదే గ్రామానికి చెందిన బొర్రా చెన్నకేశవులు, బొర్రా చెన్నకృష్ణయ్య, బొర్రా చందు, బొర్రా గోపాల్, బొర్రా గంగన్న బొర్రా చెంద్రాయుడు సమీపం బంధువు ఓ మహిళతో వివాహేతర సంబంధం ఏర్పరచుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మహిళ తాలుకా బంధువులు ఇది మంచి పద్ధతికాదని నాగరాజును పలుమార్లు మందలించారు. ఓ కేసు విషయంలో నాగరాజుకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలంటూ ఆరుగురు బంధువులు మహిళకు చెప్పారు. కానీ ఆ మహిళ ససేమిరా అనడంతో నాగరాజుపై ఆరుమంది కక్ష పెంచుకు న్నారు. ఈ క్రమంలో 8వ తేదీన తోట వద్దకు బైకుపై వెళ్లిన నాగరాజును వేటకొడవళ్లతో నరికి చంపారు. ఈ విషయమై హతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అన్ని కోణాలలో దర్యాప్తు చేపట్టారు. ఈ విచారణంలో పై ఆరుగురు నాగరాజును హత్య చేరారని నిర్ధారించిన మీదట వారిని అరెస్టు చేశామని తెలిపారు.

చంద్రబాబు అరెస్ట్ అక్రమం: వరదరాజులరెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ అక్రమం అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పుట్టపర్తి సర్కిల్‌లో మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతికి పాల్పడ్డారని, ప్రజా సొమ్ము దుర్వినియోగం చేశారని ఈ ప్రభుత్వం అక్రమంగా కేసు బనాయించడం దారుణం అన్నారు. 2021 డిశెంబర్ 9వ తేదిన నమోదు చేసిన కేసులో చంద్రబాబు పాత్రలేదని కొట్టివేసిన సంఘటనను ఆయన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలలో పూర్తిగా వ్యతిరేకత లభిస్తున్నదని, అందుకే చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టారని, ఇది రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వ పతనానికి ఇదే నాంది అని ఆయన అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్‌నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, ఘంటసాట వెంకటేశ్వర్లు, పల్లాశంకర్‌నారా యణ, రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డితో పాటు పెద్దఎత్తున టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాన కమిట అధ్యక్షునిగా చలపతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని స్థానిక కక్కయ స్వాముల వారి మఠం సమీపంలో ఉన్న ఆది జాంబఅరం జ్యోతి అన్నదాన సత్రం నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా సోమిరెడ్డిపల్లె చలపతిని కమిటీ సభ్యులు ఏకగ్రీవించారు. ఈ కమిటీని పెద్దల సమక్షంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన మాదిగల పెద్దలు ఆధ్వర్యంలో నూతన కమిటీ నిర్వహించడంతో అధ్యక్షునిగా సోమిరెడ్డిపల్లె చలపతిని ఎంపిక చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కమిటి తనపై బాధ్యతలు కల్పించిన పెద్దలకు, వివిధ గ్రామాల నుండి వచ్చిన బంధుమిత్రులకు అందరికి పేరుపేరున అభినందనలు అని, తనకు బాధ్యత కల్పించిన అందరికి ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన సత్రంకు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. త్వరలో మరో కమిటీలను ఎన్నికచేయడం జరుగుతుందని, కమిటీ ద్వారా అభివృద్ధి కోసం అందరం కృషి చేస్తామని తెలిపారు. కులమతా లకు అతీతంగా అన్నదానాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్ర కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చంద్రాయుడు, నారాయణ, నాగిపోగు పుల్లయ్య, స్థానికులు జోగయ్య, భాస్కర్, రవికుమార్, ఓబయ్య, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాయనకు నందమూరి అభిమానుల సంఘీభావం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహారదీక్షకు పట్టణ నందమూరి యువసేనా సమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. చంద్రబాబును అరెస్ట్ చేయడం దారు ణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ కార్యదర్శి సిద్దయ్య, సీబీఎన్ ఆర్మీ ఇంచార్జ్ సీజె వెంకటసుబ్బయ్య, నందమూరి యువసేన సమితి కార్యదర్శులు సురేష్‌కుమార్, చాంద్‌బాష తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామ్యం

సీపీఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు

విశాలాంధ్ర- సుండుపల్లి: మాజీ ముఖ్య మంత్రి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి, అప్రజాస్వామిక పద్ధతిలో అరెస్టు చేయడాన్ని సిపిఐ అన్నమయ్య జిల్లాసమితి ఖండిస్తున్నదనీ సీపీఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు తెలిపారు. రాయచోటి లోని స్థానిక సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక రాష్ట్రానికి ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న వ్యక్తిని అరెస్టు చేయడానికి రాష్ట్ర గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉండగా చట్టాన్ని తుంగలో తొక్కి అత్యుత్సాహంగా, అప్రజా స్వామిక పద్ధతిలో ఏసీబీ డీఐజీ చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ అన్నమయ్య జిల్లా సమితి ఖండిస్తున్నదని తెలిపారు. అరెస్టు అనంతరం కోర్టులో జరిగిన వాదోపవాదనుల తర్వాత సెక్షన్ 409 వర్తించదని కోర్టు తేల్చి చెప్పడం చూస్తుంటే, ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి, కక్ష

సాధింపు చర్యలకు పాల్పడినట్లు స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు. కావున ప్రజాస్వామ్య వ్యవస్థ లో ప్రజానుకూల సమస్యల పై పని చేయాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీలపై, ప్రజా సమస్యలపై పనిచేసే ఉద్యమ కారులపై ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం వల్ల ప్రభుత్వం తన ప్రతిష్టతను కోల్పోతుందని తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సమావేశంలో సుధీర్, రైతుసంఘ జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - రాజంపేట : ఏపీఎస్ఆర్టీసీ రాజంపేట డిపో ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం డిపో జనరల్ బాడీ సమావేశంలో ఎన్నుకున్నారు. డిపో గౌరవ అధ్యక్షులుగా ఎం ఏ మ్యాథ్యస్, డిపో అధ్యక్షులుగా సుబ్బయ్య, డిపో సెక్రటరీగా మౌలా, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బిసి శేఖర్(స్టాలిన్) చీఫ్ వైస్-ప్రెసిడెంట్గా బాబు, కోశాధికారిగా బాలాజీ వీరితో పాటు చీఫ్ అడ్వైసర్స్, ఉపాధ్యక్షులు, జాయింట్, అసిస్టెంట్, ఆర్గనైసింగ్ కార్యదర్శులుగా అన్ని వింగుల నుండి కొంతమందిని ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య, జోనల్ నాయకులు రమణయ్య, జి యస్ మాణిక్యము, అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కెవి రమణ, జిల్లా ఉపాధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి బి చంద్రశేఖర్, జిల్లా నాయకులు శ్రీనివాసులు, సుధాకర్, సీనియర్ నాయకులు చలపతి, గ్యారేజీ కార్యదర్శి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగంగ ఆలయంలో పోటెత్తిన జనం

విశాలాంధ్ర - సంబేపల్లి : సంబేపల్లి దేవ రాయి నల్ల గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తులతో పోటెత్తారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన ప్రజలు అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కలను తీర్చుకున్నారు. ప్రతివారం అమ్మవారి ఆలయం జనంతో పోటెత్తడం విశేషం. ఆలయ ఈవో కొండారెడ్డి, ఆలయ చైర్మన్ మునగ మురళి స్వామి భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను చేపట్టారు, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు.

13,14,తేదీల్లో ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

విశాలాంధ్ర- నందలూరు: మండలం లోని ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని యాజమాన్యపాఠశాల విద్యార్థుల కు ఈ నెల 13,14, తేదీల్లో స్థానిక నందలూర్ హై స్కూల్ యందు మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా ఎంపిక పోటీలు నిర్వహిస్తామని మండల కో ఆర్డినేటర్ ఎస్. కృష్ణయ్య తెలిపారు. ఆదివారం మండలం లో పనిచేస్తున్న స్కూల్ సమన్వయకర్తలతో నందలూరు హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో వీరు పాల్గొని మాట్లాడుతూ అండర్ 14, అండర్ 17 విభాగంలో బాల,బాలికలకు కబడ్డీ,ఖోఖో, వాలీ బాల్, త్రోబాల్, టెన్నికాయట్, షటిల్, బ్యాడ్మింటన్, యోగ, అథ్లెటిక్స్, తదితర అంశాలపై పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు 8985255503 నంబర్ కు సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం నారపునేని శ్రీనివాసులు, షేక్ రౌఫ్ బాష, స్కూల్ సిబ్బంది, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

చిన్నారులకు ప్రత్యేక పొదుపు డిపాజిట్లు ఖాతాలు

విశాలాంధ్ర - కమలాపురం : చిన్నారులకు ప్రత్యేక పొదుపు డిపాజిట్లు ఖాతాలు మీ పిల్లలు బంగారు భవిష్యత్తు కు మా సహకార కమలాపురం బ్యాంక్ నందున కిడ్స్ పొదుపు ఖాతాలను అందుబాటులో ఉన్నాయని డిసిసి బ్యాంక్ మేనేజర్ సుధీర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆకర్షణీయమైన పథకాలు కిడ్స్ పొదుపు యస్‌బి ఖాతాలు ఈ పథకం కేవలం 12 సంవత్సరాల లోపు చిన్నారులకు మాత్రమేఅని తెలిపారు మీ చిన్నారుల పేరుతో పొదుపు ఖాతా పొదుపు యొక్క ఆవశ్యకత కిడ్డీ బ్యాంకు డబ్బా ఉచితంగా అని తెలిపారు. ప్రతి నెల వారి పొదుపు మొత్తాన్ని కిడ్స్ పొదుపు ఖాతాలోనందున డిపాజిట్ చేయడం జరుగుతుందని తెలిపారు. పిల్లల పొదుపు మొత్తంపై ఆకర్షణీయమైన వడ్డీ ఇవ్వబడును తెలిపారు. కిడ్స్ రిక్కరింగ్ ఆర్‌డి డిపాజిట్ ఖాతాలు మినిమం డిపాజిట్ నెలకు రూ.100 అధిక డిపాజిట్ నెలకు రూ 1000 కాలపరిమితి 120 నెలలు డిపాజిట్ పై వడ్డీ రేట్లు సంవత్సరానికి 7% తోపాటు నామిని సౌకర్యం కలదని తెలిపారు డిపాజిట్ ఇన్సూరెన్స్ గ్యారెంటీ కలదు కిడ్స్ డిపాజిట్ ఎఫ్‌డిఆర్ ఖాతాలు మినిమం డిపాజిట్ రూ 10 వేల అధిక డిపాజిట్ రూ లక్ష కాల పరిమితి 120 నెలలు డిపాజిట్ పై వడ్డీ రేటు 7% సంవత్సరానికి నామినేషన్ సౌకర్యం కలదని డిపాజిట్లకు ఇన్సూరెన్స్ గ్యారెంటీ కలదు అని తెలిపారు. ఈ పథకం కేవలం 12 సంవత్సరాల లోపు చిన్నారులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. చిన్నారుల కొరకు ప్రత్యేకంగా ఉద్దేశించి డిపాజిట్ల ఖాతాల ద్వారా మీ పిల్లలకు పొదుపును ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మీ పిల్లలు ఉన్నత విద్య, వివాహ వంటి కీలకమైన బాధితులను నెరవేరాలంటే తల్లిదండ్రులుగా ఇప్పటినుండే ప్రమాళిక బద్దం ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. డిసిసి బ్యాంక్ నియమ నిబంధనలు తప్పనిసరి వర్తిస్తాయని పై విషయాలను పిల్లల తల్లిదండ్రులు గమనించగలరని, మరింత సమాచారం కొరకు బ్యాంకు సిబ్బందిని సంప్రదించాలని ఆయన అందులో పేర్కొన్నారు.

అన్నమయ్య జిల్లా ఎస్పీగా కృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీగా బొడ్డేపల్లి కృష్ణారావు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా ఎస్పీ కృష్ణారావు కు పోలీసు అధికారులు, ఎఆర్ సిబ్బంది స్వాగతం పలికి గౌరవవందనం చేశారు. పదవీ భాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర డిజిపి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అన్నమయ్య జిల్లాలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పై మా వంతుగా సత్వర చర్యలు తీసుకుంటా మన్నారు. మహిళల భద్రత, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, ఇల్లిగల్ యాక్టివిటీస్ పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.మీడియా సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డాక్టర్ శ్రీ వి బి రాజ్ కమల్ గారు , డీస్పీలు , డిపిఓ ఎఓ కృష్ణుడు, సిఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ గంగాధర రావుకు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా ఎస్పీగా పని చేసి బదిలీపై వెలుతున్న గంగాధర రావుకు జిల్లా పోలీసు యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికింది. ఆదివారం జిల్లా కేంద్రమైన రాయచోటి పోలీస్ ప్రధాన కార్యాలయం పోలీస్ గ్రౌండ్ లో జిల్లా ఎస్పీకి పోలీసు లు, హెూంగార్డులు ఘనంగా వీడ్కోలు పలుకుతూ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ వి.బి. రాజ్ కమల్, రాయచోటి డిఎస్పీ యస్. మహబూబ్ బాషా, సీఐ సుధాకర్ రెడ్డి, ఆర్ఐ లు యం.పెద్దయ్య, యస్. జావిద్, యస్. మహబూబ్ వలీ, ఏఏఓ కృష్ణుడు, ఆర్ యస్ఐ లు, ఏ ఆర్ యస్ఐ లు, డిపిఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మహిమాన్వితుడు కేవలానంద లక్ష్మీనారాయణ స్వామి

విశాలాంధ్ర - రామాపురం : మహిమాన్వితుడు కేవలానంద లక్ష్మీనారాయణ స్వామి అని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రామాపురం మండలం నల్లగుట్ట పల్లె గ్రామం బి రాచపల్లె లో మల్ రెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కేవలానంద లక్ష్మీనారాయణ స్వామివిగ్రహ ప్రతిష్ఠ, తొలి పూజలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించి శ్రీకాంత్ రెడ్డి ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగభూషన్ రెడ్డి,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, సత్యా యాదవ్, మల్ రెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో నాయకత్వ లక్షణాలు

విశాలాంధ్ర - గాలివీడు : క్రీడల వల్ల క్రీడాకారుల్లో నాయకత్వ,ఐక్యమత్యం, పోరాడే స్పూర్తి, స్నేహభావం వంటి సుగుణాలు అలవాడతాయని వైస్ ఎంపీపీ మిట్ట పల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గోరాన్ చెరువు గ్రామం వడిశలంకపల్లిలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనానికి, క్రమశిక్షణకు క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. అంతేగాక క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం పొందవచ్చన్నారు. కావున ప్రతి ఒక్కరూ క్రీడలు, వ్యాయామం నిత్యజీవితంలో తప్పనిసరి చేసుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ-2 గాలి శ్రీనువాసులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషన్ రెడ్డి, సర్పంచ్ ఉమాపతి రెడ్డి, ఉపసర్పంచ్ తంగాల వెంకటరత్నం, వైకాపా నాయకులు కసిరెడ్డి శివారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, వెంకటాద్రి, మాజీ ఎంపిటిసి చిన్నరెడ్డి, మైనారిటీ యువ నాయకులు నిజాముద్దీన్, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, అమీన్, పాల్గొన్నారు.

ఆంధ్రాలో ఉన్నామా.. పాకిస్థాన్‌లో ఉన్నామా
పవన్‌ను పోలీసులు అడ్డగించడం అమానుషం

విశాలాంధ్ర-పీలేరు: ఆంధ్రాలో ఉన్నామా.. పాకిస్థాన్ లో ఉన్నామా పవన్ ను పోలీసులు అడ్డగించడం అమానుషమని జనసేన పీలేరు నియోజకవర్గం ఉమ్మడి జిల్లా కలప రవి తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాటలాడుతు ఆంధ్రాలో రాక్షస పాలన జరుగుతున్న నేపథ్యంలో రాత్రి జనసేన పార్టీ అధినేత రాష్ట్ర అధ్యక్షులు హైదరాబాదు నుండి మంగళగిరి పార్టీ కీ వెళుతుంటే పోలీసులు అడ్డగించిన విధానంపై నిరసిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు.ఈ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పోలీసు యంత్రాంగం ప్రజల కు రక్షణ లేకుండా కేవలం సీఎం తొత్తులుగా పనిచేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు.ప్రతిపక్ష గొంతులు నొక్కుతూ హిట్లర్ విధానాన్ని అనుసరిస్తూ ఇలాంటి నీ జాతి నీచ వైఖరిని అవలంబిస్తున్న వైసీపీ శ్రేణులు వారి ముఖ్య నాయకులు సరైన సమయంలో సరైన సమాధానం చెబుదామని అన్నారు.ఈ రాష్ట్రంలో పవన ప్రభంజనాన్ని నిలువరించే శక్తి వైసీపీ ప్రభుత్వానికిలేదని అన్నారు. ఇకనైనా ఈ వైసీపీ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టాలనిఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కె.వి పల్లి మండల అధ్యక్షులు మోహన్ మహేష్ ప్రధాన కార్యదర్శి ధన శేఖర్ మొదలగు జనసైనికులు నిరసన తెలియజేయడం జరిగిందని అన్నారు. పీలేరు మండలం అధ్యక్షులు కార్యకర్తలు జనసైనికులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అరాచక పాలనకు ప్రజలు బుద్ధి చెబుతారు

విశాలాంధ్ర -రామసముద్రం: వైసిపి ప్రభుత్వం అరాచక పాలనకు ప్రజలు బుద్ధి చెబుతారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ తెలిపారు . చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం ఆయన గుంతల పేటలోని తన ఇంటి వద్ద తెలుగుదేశం శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ 2021లో సాక్షాత్తు రాష్ట్ర అత్యున్నతన్యాయస్థానం కేసును రిజర్వులో ఉంచిందని చెప్పారు. అలాంటి కేసులో చంద్రబాబును సంబం ధం లేకపోయినా అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ప్రజలు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని తగిన గుణపాఠం చెప్పేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిన్ను హరినాథ్ రెడ్డి వెంకటరమణ దినేష్ కిట్ట పాల్గొన్నారు.

నేడు మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు:- యువ ఎంపీ మిద్దున్ రెడ్డి నేడు జన్మదిన వేడుకలను వైసీపీ కుటుంబ సభ్యులు చేయనున్నారని ఏపీ టూరిజం కౌన్సిల్ మెంబర్ షేక్ షాకీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు రాయలసీమ ముద్దబిడ్డ ,దేశ రాజకీయాలలో యువ కెరటం, లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డిబివెంకటబిమిథున్‌బిరెడ్డి నేడు పుట్టిన రోజు సందర్భంగా పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏపీ టూరిజం కౌన్సిల్ మెంబర్ షేక్ షాకీర్ ఆధ్వర్యంలో 11 తేది ఉదయం 10:00 గంటలకు రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ రక్త దాన శిబిరం ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వీరభద్రాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు ప్రతిరోజు నిత్యాన్న దానం జరుగుతున్నది. భక్తులు అందరు అన్న ప్రసాదం స్వీకరించువలెనని ఆలయ చైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డివి రమణారెడ్డి తెలియజేశారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఆదివారం రాయచోటి పట్టణంలో దివానే సాబ్ దర్గా ఎదురుగా జిన్నా సేవా సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి సంకల్ప ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, జిన్నా సేవా సంస్థ అధ్యక్షుడు జిన్నా షరీఫ్ లతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.సంకల్ప ఆసుపత్రికి చెందిన గుండె వైద్య నిపుణులు డా నాగరాజ్ కుమార్,ఎమర్జెన్సీ మెడిసిన్ డా అనంత నాగ్,ఫిజీషియన్ అండ్ డయాబెటలిస్ట్ డా రాజశేఖర్ రెడ్డి,యూరాలజిస్ట్ అండ్ ఆండ్రాలజిస్ట్ డా వినయ్ భరద్వాజ్,ప్రసూతి వైద్యురాలు డా వాణి రెడ్డి,న్యూరో సర్జన్ డా సుదర్శన్, ఫిజియో థెరఫీ డా రహమతుల్లా , ఆసుపత్రి బిజినెస్ దేవలప్ మెంట్ డైరెక్టర్ సోమేశ్వర్ లు పాల్గొని రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ స్పెషలిస్ట్ డాక్టర్లచే రోగుల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,ఆసీఫ్ ఆలీఖాన్, ఫయాజ్ అహమ్మద్, రియాజ్, రియాజుర్ రెహమాన్, సాయి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, ఆర్ట్స్ శంకర్, సంబేపల్లె తేజ స్కూల్ కరెస్పాండెంట్ విజయ్ కుమార్ రెడ్డి,కొత్తపల్లె ఇంతియాజ్ , సంకల్ప ఆసుపత్రి పి ఆర్ ఓ వలీ పాల్గొన్నారు.

మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమం విజయవంతం చేద్దాం:డి.ఎమ్.హెచ్.ఓ

విశాలాంధ్ర-రాయచోటి: శిశువుల్లో,గర్భవతులలో వంద శాతం వ్యాధినిరోధకతను పెంచే సరికొత్త, మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని , సమిష్టి కృషితో జయప్రదం చేద్దాం అని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య అన్నారు. ఈ సందర్భంగా డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా మిషన్ ఇంద్రధనుస్సు పై ఆరోగ్య సిబ్బందికి, వైద్యులు కు ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఇవ్వడం జరిగింది అని అన్నారు. మిషన్ ఇంద్రధనస్సు యొక్క ప్రధాన ఉద్దేశ్యము ఐదు సంవత్సరాల లోపు, ప్రతి బిడ్డకు మరియు ప్రతి గర్భవతికి, ఇప్పటివరకు అందని అన్ని వ్యాధినిరోధక టీకాలను అందేటట్లు చేయడమేనని,మరియు అంతిమంగా మీసిల్స్,రూబెల్లా వ్యాధులను 2023 సంవత్సరం అంతానికి తరిమివేయడమే. ఈ కార్యక్రమము సూక్ష్మ ప్రణాళిక వారిగా ఇంటింటికి తిరిగి జిల్లాలోని 501 సచివాలయ పరిధులలో ఆరోగ్య సిబ్బంది చే లబ్ధిదారులను గుర్తించడం, జరిగిందని తెలిపారు. గుర్తించిన బిడ్డలకు, గర్భిణీ స్త్రీలకు రెండవ విడతలో , సెప్టెంబర్ 11వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రౌండ్ కు,ఆరు దినాలు నిర్దేశించిన గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు కలసి విజయం సాధిస్తామని డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య పిలుపునిచ్చారు.

చంద్రబాబు అరెస్టుపై భగ్గు మంటున్న శ్రేణులు

రాజంపేటలో టీడీపీ నేతల గృహ నిర్బంధం- ద్వితీయశ్రేణి నల్ల బ్యాడ్జీలతో నిరసనాగ్రహం - ఇది కక్షసాధింపు చర్య : టీడీపీ నేత చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్ కేసులో మాజీ సీఎం చంద్రబాబు అరెస్టుతో రెండవ రోజు ఆదివారం కూడా రాజంపేటలో టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. ప్రముఖ విద్యావేత్త, నియోజకవర్గ సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జిలు గురించి మోకాళ్లపై నిలబడి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అప్రమత్తమైన పోలీసులు ఎక్కడికక్కడ నాయకులను గృహనిర్బంధాలు, రోడ్డుపైకి వచ్చేందుకు ప్రయత్నించిన వారిని హౌస్ అరెస్టులు చేశారు. తెలుగు తమ్ముళ్లు ఆగ్రహ జ్వాల రగలటంతో పలు రకాలుగా నిరసన గ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. అగ్రశ్రేణి నేతలు అరెస్టుతో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి సీఎం డౌన్ డౌన్ అంటూ నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నేత చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలకు వాస్తవాలు తెలియనివ్వకుండా టిడిపి నాయకులను హౌస్ అరెస్టు చేయడం జరుగుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెబుతారన్నారు. ప్రపంచ మన్నలను పొందిన మిషనరీ నాయకుడు అయినటువంటి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైసీపీని బంగాళాఖాతంలో కలిపేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ చలమయ్య యాదవ్, టిడిపి నాయకులు కోమర వెంకట నరసయ్య, గాలి సుబ్బయ్య, భాస్కర్ రాజు, నందకుమార్, జయచంద్ర, నాగయ్య, హరినాథ్ రెడ్డి, శరత్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన దీక్ష

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం ఉదయం టిడిపి ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు అద్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు రాజకీయ జీవితంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని అలాంటి వ్యక్తిపై అక్రమ కేసు పెట్టడం వైసిపి రాజకీయ మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు. 14 సంవత్సరాల పాటు రాష్ట్రానికి నీతి నిజాయితీ ముఖ్యమంత్రిగా పాలించిన ఘనత బాబుకే దక్కిం దన్నారు. చంద్రబాబు పర్యటనలకు, లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్న దృశ్యాలను సహించ లేక అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచినేని విశ్వేశ్వరనాయుడు, నీలకంఠయ్య, కమతం నాగరాజు, గుంటుమడుగు వెంకటేశ్వరరాజు, పులెల రమేష్ బాబు, నాయుడోరి రమణ, నాగినేని వెంకటరమణ, కల్లా చలపతి, అనుమలగుందం చంద్రమోహన్, గునిపాటి చెన్నరాయుడు,చప్పిడి రమేష్ బాబు ,గడికోట సుబ్బరాయుడు, ముక్కర శంకరయ్య, పోగూరు శివయ్య, మద్దిన గిరి నాయుడు, సుబ్బరాఘవులు, అనితదీప్తి, బాలు ఇందిరమ్మ, మెహతా బేగం,కటికం సునీత, ఆకేపాటి సుకుమార్ రెడ్డి, పెరుగు కృష్ణయ్య నాయుడు, కరీముల్లా, కస్తూరి శ్రీధర్, జయచంద్ర, శశివర్ధన్, రాజశేఖర్, తేనేపల్లి చిన్న, బుంగటావుల రాజశేఖర్, కోటేశ్వరనాయుడు తదితరులు నిరసనదీక్ష లో పాల్గొన్నారు.

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

విశాలాంధ్ర - వీరబల్లి : మండలం సానిపాయి గ్రామంలో ఆదివారం మండల జనసేన నాయకులు గుగ్గిళ్ళ నాగార్జున ఆధ్వర్యంలో వీరబల్లి మండలంలోని 230 మంది జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు రాజంపేట జనసేన నాయకులు అతికారి దినేష్ చేతుల మీదుగా సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శిలు తాతంశెట్టి నాగేంద్ర, ముఖరం చాంద్, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, కడప జనసేన పార్టీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. మొదట సానిపాయి చెక్ పోస్ట్ దగ్గర నుంచి ఏర్పాటు చేసిన ర్యాలీలో నాయకులందరూ పాల్గొని అక్కడి నుంచి భారీ ర్యాలీగా కార్యక్రమం జరిగే వేదిక వద్దకు చేరుకొని అనంతరం జనసేన క్రియాశీలక సభ్యులకు సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. జనసేన పార్టీ కార్యకర్తలు వీర మహిళలను ఉద్దేశించి నాయకులందరు మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అతికారి దినేష్ ఆధ్వర్యంలో సానిపాయికీ చెందిన వైసిపి టిడిపి పార్టీల నుంచి 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరడం జరిగింది. అతికారి దినేష్ మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని కార్యక్రమం క్రియాశీలక సభ్యత్వం జనసేన పార్టీ ద్వారానే సాధ్యమైంది. ప్రతి జన సైనికుడికి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండాలి అన్నదే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉద్దేశం. భారతదేశంలోనే అనేక దశాబ్దాలుగా అనేక రాజకీయ పార్టీలో ఉన్న అధికారం అనుభవించిన పార్టీలు ఉన్నా జనసేన పార్టీ అధికారంలో లేకపోయినా జన సైనికులకు వారి కుటుంబాలకు ఏదైనా ప్రమాదవశాత్తు జరిగిన ఐదు లక్షల ప్రమాద బీమా 50వేల రూపాయలు ఆరోగ్య బీమా వారికి అందజేసి అండగా నిలబడుతున్నాం అంటే అందుకు కారణం ఏకైక వ్యక్తి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆ మహోన్నత వ్యక్తికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఇంతటి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా వీరబల్లి మండల జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన వంటి పార్టీ పెద్దలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు రెడ్డి రాణి, రూప, జనసేన పార్టీ నాయకులు జోగినేని మనీ, ఓబులేసు, గుగ్గిళ్ళ వెంకటేష్, నేతి వెంకటేష్, నాగరాజ, ఓబులయ్య, హేమంత్, పఠాన్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీశ్రేణుల నిరసన

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు ఏపీ సీఐడి పోలీసుల అక్రమ అరెస్ట్ కు వ్యతిరేకంగా టీడీపీ కార్యాలయం ఎదురుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీడీపీశ్రేణులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్ట్ నుఖండిస్తూ, ప్రపంచ దేశాలు గర్వించ దగిననేత,ప్రపంచ పఠంలో ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తలమానికంగా నిలబెట్టిన అభివృద్ధి ప్రధాత చంద్రబాబు నాయుడని, ప్రజాసమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వ వ్యతిరేక విధానాల్ని వ్యతిరేకిస్తూ నిత్యం ప్రజల్లో ఉండే నాకుడిని రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా అరెస్ట్ చేయడం తగదని వారన్నారు. జగన్మోహన్ రెడ్డికు రాష్ట్రం అభివృద్ధి కంటే కక్ష సాధింపు చర్యలే ముఖ్యమని,ఈలాంటి చర్యలకు రాష్ట్రం వేదికగా మారిం దని అన్నారు.ముందస్తు సమాచారం లేకుండా,ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారని, అధికారం ఎవ్వరికి శాశ్వితం కాదని, చివరకు గెలిచేది న్యాయమేనంటూ, ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ చంద్రబాబు నాయుడు ను విడుదల చేయాలని నినాదాలతో హెూరెత్తించారు. అనంతరం నిరసన వ్యక్తం చేశారు.

నల్లగంగ ఆలయంలో పోటెత్తిన జనం

విశాలాంధ్ర-రాయచోటి: సంబేపల్లి దేవ రాయి నల్ల గంగమ్మ ఆలయం లో ఆదివారం భక్తులు పోటెత్తారు. చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన ప్రజలు అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం మొక్కలను తీర్చుకున్నారు. ప్రతివారం అమ్మవారి ఆలయం జనంతో పోటెత్తడం విశేషం. ఆలయ ఈవోకొండారెడ్డి ఆలయ చైర్మన్ మునగ మురళి స్వామి భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను చేపట్టారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.